ChimataMusic.com
Patha Patala Parnasala

# రేపంటి రూపం కంటి

చిత్రం: మంచి-చెడు (1963)

పాడినవారు: ఘంటసాల, సుశీల

సంగీతం: ఎం.ఎస్. విశ్వనాధన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

<u>పల్లవి:</u>

రేపంటి రూపం కంటి..

పూవింటి చూపుల వంటి

నీ కంటి చూపుల వెంటా నా పరుగంటి

రేపంటి వెలుగే కంటి..

పూవింటి దొరనే కంటి

నా కంటి కళలు కలలు నీ సొమ్మంటి

ChimataMusic.com
Patha Patala Parnasala

<u>చరణం 1:</u>

నా తోడు నీవై ఉంటే నీ నీడ నేనేనంటి..

ఈ జంట కంటే వేరే లేదు లేదంటి

నా తోడు నీవై ఉంటే నీ నీడ నేనేనంటి..

ఈ జంట కంటే వేరే లేదు లేదంటి

నీ పైన ఆశలు ఉంచి.. ఆపైన కోటలు పెంచి

నీ పైన ఆశలు ఉంచి.. ఆపైన కోటలు పెంచి

నీ కోసం రేపూ మాపూ ఉంటిని నిన్నంటి

రేపంటి రూపం కంటి..

పూవింటి చూపుల వంటి
నీ కంటి చూపుల వెంటా నా పరుగంటి

చరణం 2:

నే మల్లె పువ్వై విరిసి నీ నల్లని జడలో వెలిసి..
నీ చల్లని నవ్వుల కలిసి ఉంటే చాలంటి

నే మల్లె పువ్వై విరిసి నీ నల్లని జడలో వెలిసి..
నీ చల్లని నవ్వుల కలిసి ఉంటే చాలంటి

నీ కాలి మువ్వల రవళి నా భావి మోహన మురళి
నీ కాలి మువ్వల రవళి నా భావి మోహన మురళి
ఈ రాగ సరళి తరలి పోదాం రమ్మంటి

ChimataMusic.com
Patha Patala Parnasala

రేపంటి వెలుగే కంటి..
పూవింటి దొరనే కంటి
నా కంటి కళలు కలలు నీ సొమ్మంటి

చరణం 3:

నీలోని మగసిరి తోటీ నాలోని సొగసుల పోటీ..
వేయించి నేనే ఓడి పోనీ పొమ్మంటి

నేనోడి నీవే గెలిచి.. నీ గెలుపు నాదని తలచి
నేనోడి నీవే గెలిచి.. నీ గెలుపు నాదని తలచి
రాగాలు రంజిల్లు రోజే రాజీ రమ్మంటి

రేపంటి వెలుగే కంటి..
పూవింటి దొరనే కంటి
నా కంటి కళలు కలలు నీ సొమ్మంటి

రేపంటి రూపం కంటి..

పూవింటి చూపుల వంటి

నీ కంటి చూపుల వెంటా నా పరుగంటి

ChimataMusic.com